నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

అంబర్‌పేట, జనవరి 20 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ సీఈ కాలనీ పార్కులో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఈ నెల 21వ తేదీ మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తోపాటు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మంద కృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలి

ఈస్ట్‌జోన్ డీసీపీకి ఫిర్యాదుచేస్తున్న మల్లన్న

అంబర్‌పేట, జనవరి 20 : పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జనవరి 17న నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మంద కృష్ణ మాదిగను ప్రజలే తరిమికొట్టి చంపుతారని ఆయనను బహిష్కరించాలని ఉద్రిక్తలు చెలరేగేలా మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి అనుచిత వ్యాఖ్యలు చేశారని, అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ లాయర్ మల్లన్న సోమవారం ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామికి ఫిర్యాదు చేశారు. క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. అలాగే మంద కృష్ణ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట దండోరా నాయకులు బడుగుల బాలకృష్ణ, వంగూరి శ్రీహరి, కె.శంకర్రావు, బోయ రమణ, కొయ్యాడ రమేశ్, రాజు, అశోక్ తదితరులు ఉన్నారు.

యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి



రాజకీయంగా, ఆర్థికంగా యాదవులు రాణించినప్పుడే మనుగడ సాధ్యమని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్ అన్నారు. చట్టసభల్లో యాదవులకు తగిన ప్రాముఖ్యత కల్పించి, యాదవులు పాల వ్యాపారం చేసుకోవడానికి, గేదెల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని కోరుతూ రాములుయాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దయాకర్‌యాదవ్, ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, జనవరి 20

ఐకాన్ అవార్డుతో సత్కరిస్తున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

అభిలాష కృషి ప్రశంసనీయం

రవీంద్రభారతి, జనవరి 20 : అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, సంస్థ ప్రయత్నానికి ప్రజల నుంచి ప్రోత్సాహం, సహకారం చాలా అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో అభిలాష హెల్పింగ్ యాడ్స్ ఆర్గనైజేషన్ పంచమ వార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి సావిత్రిబాయి, జ్యోతిరావుపూలే ఐకాన్ అవార్డులతో60 మందిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా విచ్చేసిన మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలనం చేసి సంఘ సేవకులకు అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. అభిలాష హెల్పింగ్‌హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ రెండు తెలుగు రాష్ట్రాలలో పేద ప్రజలకు అండగా ఉంటూ తన నిస్వార్థ సేవలు అందించడం అభినందనీయమన్నారు. సరోజనమ్మకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి తోడ్పాటునిందించడం ప్రశంసనీయమన్నారు. డాక్టర్ రఘు అరకపూడి, న్యాయవాది జి.రవిప్రకాశ్, సినీమా టీవీ కళాకారుని జ్యోతిస్వరూప్, మా అసోసియేషన్ ఈసి సభ్యులు మాణిక్‌రావు, సిరాజ్, లీగల్ అడ్వజర్ జ్యోతి, దైవజ్ఞ శర్మ, గుర్రపు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

26న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాచిగూడ, జనవరి 20 : సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాలలో చదివిన 1975 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 50 ఏండ్లు పూర్తైన సందర్భంగా ఈ నెల 26వ తేదీన(ఆదివారం) పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు మీడియా కో–అర్డినేటర్ తోకల వివేకానంద తెలిపారు. సోమవారం బర్కత్‌పురలో మాట్లాడుతూ.. 1975 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9848047123లో సంప్రదించాలి.

రాకేశ్ జైస్వాల్‌కు సన్మానం

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ అడ్వైజరీ మెంబర్‌గా నియమితులైన జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్‌జైస్వాల్‌ను నాయకులు సన్మానించారు. హిందీనగర్‌లోని జాంబాగ్ డివిజన్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో నాయకులు రఘు కాంబ్లే, ప్రవీణ్ బాబు, రామకృష్ణ, రేణుక, కాజల్, జగపతి, భారత్, నర్సింగ్, సందీప్, రవి, ముఖేశ్, క్రాంతి, రవి, రాజు, సన్నీ, పప్పు తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, జనవరి 20

ప్రజల సమస్యలు పరిష్కరించండి

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బేగ్ ఖాద్రి అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ విద్యాధర్‌ను కలిసి బస్తీలు,కాలనీలలో సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం నాయకుడు జాఫర్‌ఖాన్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 20

బంగారు పథక విజేత పి.వంశికి అభినందన

బంగారు పథకాన్ని సాధించిన ఎంబీఏ విద్యార్థి పి.వంశిని అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ రాకేష్‌రెడ్డి తదితరులు

అబిడ్స్, జనవరి 20 : మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థి వంశి ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో విజయం సాధించి బంగారు పథకాన్ని సాధించాడు. 2023 సంవత్సరంలో కూడా గుజరాత్‌లో జరిగిన నేషనల్ గేమ్స్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు పథకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా వంశిని కళాశాల డైరెక్టర్ రాకేష్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీపతిరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. బెనకోప్, కళాశాల ఎంబీఏ హెచ్ ఓడీ డాక్టర్ సుజాత తదితరులు కళాశాలలో మొండేటి వంశిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ పంతంగా, షమీమిలియాస్, పీఆర్ఓ రేణికుంట శ్రీకాంత్ పాల్గొన్నారు.

టోలిచౌకి చౌరస్తాలో సుందరీకరణ పనులు ప్రారంభం

టోలిచౌకి చౌరస్తాలో సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం, జనవరి 20 : ప్రజలకు రోడ్లను ఆకర్షణీయంగా రూపొందించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్‌లలో ఉన్న ప్రధాన రోడ్లు, చౌరస్తాల సుందరీకరణ పనులను చేపట్టారు. సోమవారం సాయంత్రం టోలిచౌకి చౌరస్తాలో జరుగుతున్న సుందరీకరణ పనులను కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడడు, నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, ఏఈ ఉదయ్ పర్యవేక్షించారు. పనులలో నాణ్యతను పాటించాలని ఆదేశించారు.

పేద పూజారులకు ఆర్థిక చేయూత

పూజారులకు నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 20 : అంబర్ పేట నియోజకవర్గంలోని పలు గుడులలో ప్రతి రోజూ దూపదీప, నైవేద్యం సమర్పిస్తున్న పేద పూజారులకు గత ఆరేండ్లుగా ప్రతి నెలా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గౌరవ వేతనం అందజేస్తున్న విషయం తెలిసిందే.. సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెలకు సంబంధించి 12 మంది పూజారులకు రూ. 5 వేల చొప్పున మొత్తం రూ.60 వేలు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేత..

అంబర్‌పేట డివిజన్ ఆకాశ్‌నగర్ చెందిన షబీనాబేగం కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఓ ప్రైవేటు దవాఖానలో శస్త్ర చికిత్స చేయించుకుంది. ఆమెకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సిఫారసుతో సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.2లక్షల విలువగల ఆమోద పత్రాన్ని సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

ప్రజావాణిలో వినతి పత్రాలు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్ వెంకన్న

చార్మినార్, జనవరి 20 : ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చార్మినర్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. సోమవారంం కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీవకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చార్మినార్ జోనల్ పరిధిలో ఇంజినీరింగ్ పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్డు నిర్మాణ పనులు, పార్క్ సమస్యల, అక్రమ నిర్మాణాలు, అక్రమ స్టాల్స్‌పై ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత విభాగాలచే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ కమిషనర్, శైలజ, ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్, శంకర్‌సింగ్, ఏఎంసీ రాజారావ్, వెటర్నరీ డిప్యుటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాల పంపిణీ

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, అధికారులు

కార్వాన్, జనవరి 20 : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్వాన్ డివిజన్‌లోని పన్నీపురా ప్రభుత్వ దవాఖానలో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్, వినికిడి పరికరాలు అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శారీరక లోపం ఉన్నవారు మానసిక ధైర్యంతో ముం దుకు సాగాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అవసరమైనవారికి తప్పకుండా ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ డివిజన్ కార్పొరేటర్‌లు ఎం. స్వామి యాదవ్, నసీరుద్దీన్, హారున్ ఫరాన్, అమీరుద్దీన్, సర్కిల్–13 డీఎంసీ శశిరేఖ, ప్రాజెక్టు అధికారి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్‌మాదిగ, ఇతర పార్టీల నాయకులు

కాచిగూడ, జనవరి 20: తెలంగాణలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని తెలంగాణ మాదిగ మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్‌మాదిగ విజ్ఞప్తి చేశారు. సోమవారం బర్కత్‌పురలోని సమాజిక భవన్ మహా కూటమి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుడు, డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసి, ప్రజలకు సేవా చేయడానికి గంగాధర్‌కు అవకాశం కల్పించాలని నేషనల్ పొలిటికల్ పార్టీ ఫ్రంట్ చైర్మన్ నారగోని, భారతీయ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ దయానంద్‌రావు, 57 ఉప కులాల జాతీయ అధ్యక్షుడు కళ్యాణ్ ప్రమ్‌రాజ్, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు రాజు, ఇతర రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో రాజ్‌పటేల్, బాలస్వామి, జనార్దన్‌బాబు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కార్వాన్, జనవరి 20 : వ్యక్తి అదృశ్యమైన ఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఏఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌నగర్‌లోఉంటున్న ఆహ్మద్ హుస్సేన్ ఈ నెల 19న బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టప్పాచబుత్రా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వేవ్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

మెహిదీపట్నం, జనవరి 20 : ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెహిదీపట్నం ఉషోదయ కాలనీ ప్రధాన రోడ్డులో ఓ గుర్తు తెలియని వ్యక్తి తెల్లవారుజామున ఫిట్స్ వచ్చి పడిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి అతడు చనిపోయినట్లు గుర్తించారు. దీంతో మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించా రు. వివరాలకు ఫోన్ నం. 8712 660410 లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

ఫుట్‌పాత్‌పై వృద్ధుడు..

కాచిగూడ, జనవరి 20: చలికి వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(80)కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుక భాగంలో ఫుట్‌పాత్‌పై చలికి సోమవారం మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుని ఒంటిపై నలుపు రంగు చొక్క, బూడిద రంగు దోవతి ధరించి ఎత్తు 5.3 ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

రవీంద్రభారతి, జనవరి 20 : రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల వాడ మధన్‌మోహన్, గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటచారి, ప్రధాన కార్యదర్శి చొల్లెటి కృష్ణామాచార్యులు, రంగారెడ్డి జిల్లా సంఘం అధ్యక్షుడు పబ్బోజు పులిగిళ్ల శ్రీనివాసాచారి, హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు పబ్బోజు భిక్షపతి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ వీరాచారి, ఉపాధ్యక్షుడు రాళ్లబండి విష్ణుచారిలులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.

సంచార పుస్తక ఎగ్జిబిషన్ వాహనం ప్రారంభం

పుస్తక పరిక్రమ సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్

సుల్తాన్‌బజార్, జనవరి 20 : దేశవ్యాప్తంగా పుస్తకాలను అందించడంలో ఏడు దశాబ్దాలుగా నేషనల్ బుక్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, తాను చిన్నప్పటి నుంచి ఆ పుస్తకాలను కొనుక్కున్నానని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ అన్నారు. సోమవారం విశ్వ విద్యాలయం దర్బార్ హాల్ వద్ద నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేది నుంచి మార్చి 20వ తేది వరకు 21 జిల్లాల్లో సమారు 2వేల కిలోమీటర్ల పరిధిలో నిర్వహిస్తున్న తెలంగాణ పుస్తక పరిక్రమ(సంచార పుస్తక ఎగ్జిబిషన్) సంచార వాహనాన్ని ఆమె నేషనల్ బుక్ ట్రస్ట్ బోర్డ్ ఆఫ్ ట్రస్టు సభ్యులు, ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ గుండు వల్లీశ్వర్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారిలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులతో పాటు భారతీయ భాషల్లోని గొప్ప సాహి త్యాన్ని చదివే వారికి, పిల్లలకు ఇది గొప్ప అవకాశమని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పరిక్రమ 50 భారతీయ భాషల్లోని పుస్తకాలను విద్యా ర్థులకు ఉపయోగపడే విజ్ఞానాన్ని పెంచే, ప్రపంచ స్థాయిలో మేథస్సును పెంచే పుస్తకాలను మన గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసు కువస్తోందని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు, సంఘ సంస్కర్తలు, వేదాంతులు, వీర నారీమణుల గురించి, ఖగోళ శాస్త్రం, వైద్య శాస్త్రం, గణిత శాస్త్రం, మన చరిత్ర, అంతరిక్ష పరిశోధనలు, పర్యావరణం, మన ఇతిహాసాలు, మన స్వావలంబన విజయాలు తదితర అనే విషయాల గురించి ప్రతి విద్యార్థి మెదడుకి పదును పెట్టే రచనలు ఈ సంచార ప్రదర్శనలను అలరిస్తాయని అన్నారు. మన గ్రామీణ ప్రాంత విద్యార్థులకి ఒక స్వర్ణావకాశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పత్తిపాక మోహన్, పీఆర్‌వో డాక్టర్ కృష్ణాజీరావు, అకాడమిక్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ లోక పావని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శైలజ, తెలుగు లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం

ప్రజల అభివృద్ధే ధ్యేయమని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. రానున్న వేసవికాలంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సోమవారం మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, విజయ్‌నగర్ కాలనీ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యే హుస్సేన్‌ను కలిసి నీటి సమస్యలపై ఫిర్యాదులు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రజలకు వేసవిలో నీటి సమస్యలు రాకుండా జల మండలి అధికారులు కృషి చేయాలని అన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 20

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

అంబర్‌పేట, జనవరి 20 : గాలిపటాల తొలగింపు, లైన్‌ల మరమ్మతుల కారణంగా నేడు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు..

శంకరమఠం ఫీడర్ పరిధిలోని శంకరమఠం, పద్మకాలనీ, నల్లకుంట, మాతృశ్రీ స్కూల్, అమర్ మెటర్నిటీ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

11కేవీ చెన్నారెడ్డినగర్ ఫీడర్ పరిధిలోని ప్రేంనగర్, అహ్మద్‌నగర్, పోచమ్మ దేవాలయం, సమోసా ఖార్కానా పరిసర ప్రాంతాలలో కరెంటు ఉండదు.

12 నుంచి ఒంటి గంట వరకు..

11కేవీ ఆజామాబాద్ ఫీడర్ పరిధిలో అచ్యుత్‌రెడ్డి మార్గ్, సీపీఎం కార్యాలయం, రాంనగర్ గుండు పరిసర ప్రాంతాలలో కరెంటు ఉండదు.

2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు..

11కేవీ నల్లకుంట ఫీడర్ పరిధిలో నల్కుంట, భారతి ఇన్‌స్టిట్యూట్, విజయ బ్యాంక్, తిలక్‌నగర్ రోడ్ ఎదురుగా, ఫీవర్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదు.

3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

11కేవీ ఇందిరానగర్ ఫీడర్ పరిధిలోని తిలక్‌నగర్, కిషన్‌రావు హాస్పిటల్, ఇందిరానగర్, తిలక్‌నగర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదు.

మెహిదీపట్నం పరిధిలో..

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..

బజార్‌ఘాట్, హనుమాన్ ఆలయం, హిమాలయ హోటల్, నీలోఫర్ హోటల్, రెడ్‌హిల్స్ వాటర్ వర్క్స్ లైన్, లక్డీకాపూల్, ఫ్యాఫ్సి, బజార్‌ఘాట్ ప్రగతి ప్రెస్ ప్రాంతం.

2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

వుడ్ బ్రిడ్జి హోటల్, బ్లూ సాతిత్ హోటల్, అయోధ్యహోటల్ ప్రాంతాలు, గోకుల్‌నగర్, కైలాష్‌నగర్, షాన్ నగర్, ఫిరోజ్‌గాంధీనగర్ నాలా, ఇందిరానగర్, మోజం పురా, గ్లోరి థియేటర్, హాశంనగర్, విజయ్‌బాగ్ అపార్టుమెంట్స్, అంబా హాస్పిటల్, ఏవీ కాలేజీ వెనుక వైపు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు..

అహ్మద్‌నగర్, ఫస్ట్‌లాన్సర్, భోలానగర్, గ్రేవ్ యార్డు, బడా బజార్, పోచమ్మ బస్తీ, ఖాజానగర్, హాశం కంపౌండ్, మైని స్కూల్, నయా బస్తీ, మిలటరీ వాల్.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు..

సయ్యద్‌నగర్–1, 2, అహ్మద్‌నగర్, ఫస్ట్‌లాన్సర్, భోలానగర్, శ్రీరాంనగర్, బడా బజార్, పోచమ్మ బస్తీ ప్రాంతాలు.

బీసీలంటే బిచ్చగాళ్లు కాదు, వాటాదారులు : ఆర్ కృష్ణయ్య

చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ

కాచిగూడ, జనవరి 20: బీసీలంటే బిచ్చగాళ్లు కాదని, వాటాదారులని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుర్గానరేశ్, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. చదువుతోనే బీసీ బతుకులు మారుతాయని అన్నారు. బీసీల సమస్యలను పరిష్కరించాలని, ఫిబ్రవరి 6, 7 తేదీలలో 'చలో ఢిల్లీ' కార్యాక్రమాన్ని వేలాది మంది బీసీలతో చేపట్టినట్లు పేర్కొన్నారు. బీసీల బతుకులు 'ఎక్కడ వేసిన గొంగళి.. అక్కడే..' అన్న చందంగా ఉన్నాయని, అందుకు బీసీలు సంఘటితమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, క్రిమీలేయర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 యేండ్లు దాటిన బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరడంలేదని, బీసీలకు రావాల